
కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 25 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 266 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## హెచ్‌సీఏ కార్యాలయంపై విజిలెన్స్ దాడులు



**ఉప్పల్ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్‌లోని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ)లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హెచ్ సి ఏ కార్యాలయంపై దాడులు నిర్వహించారు. అక్రమ టెండర్ల ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి అన్ని రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాంట్రాక్టులు ఇవ్వడంలో కొందరు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## రెవెన్యూ అధికారులపై కబ్జాదారుల దాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్ఐ రమేష్




2

# చదువుకున్న గృహిణులకు... వర్క్ ఫ్రమ్ హోమ్

### ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకానమిక్ యాక్టివిటీ పెరుగుతుంది

- మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదు
- వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో ఉపాధి పొందుతారు
- రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నెబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై నిర్ణయం
- గ్రామాల్లో చిన్న పట్టణాల్లో ఉన్న వారికి శిక్షణ
- గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం
- సమీక్షలో చంద్రబాబు కీలక నిర్ణయం



**అమరావతి డిసెంబర్ 24(నిఘా న్యూస్):** గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నెబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలకె నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు ..మిగతా 2లో



## అంబేద్కర్‌పై బీజేపీకి ద్వేషం

### అమిత్ షా వ్యాఖ్యలతో వెల్లడి

### అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు పీసీసీ ర్యాలీ

**హైదరాబాద్ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్క, తుమ్మల నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని తమకు దేవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా ..మిగతా 2లో

## వందేభారత్‌లో స్లీపర్ కోచ్

### ట్రయల్ రన్ విజయవంతం



2

# మళ్లీ పిలిస్తే రావాలి

- ముగిసిన అల్లు అర్జున్ విచారణ
- తండ్రి, మామతో కలసి హాజరు
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు

**హైదరాబాద్ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన ..మిగతా 2లో



## ఛాంపియన్స్ ట్రోఫీ-2025

# షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం
- కరాచీలో న్యూజిలాండ్, పాకిస్తాన్‌ల మధ్య మొదటి మ్యాచ్
- మార్చి 9న జరగనున్న ఫైనల్ సమరం




2



## దేశవ్యాప్తంగా శ్రీవారి కార్యక్రమాలు

### అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బంది

- స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హెూదా కోసం వినతి
- తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఏర్పాటుకు నిర్ణయం
- కంచి పీఠం పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయింపు
- ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు
- తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

**తిరుమల డిసెంబర్ 24(నిఘా న్యూస్):** తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హెూదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, ..మిగతా 2లో

# పుష్ప వివాదానికి త్వరలో ముగింపు



- సినీ ప్రముఖులతో కలిసి ముఖ్యమంత్రిని కలుస్తాం
- పరిశ్రమకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటా
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన దిల్ రాజు
- అర్జున్‌పై కేసు సరికాదన్న రేవతి భర్త భాస్కర్

**హైదరాబాద్ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉందని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను ..మిగతా 2లో

## మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

### హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావులకు ఊరట

### తదుపరి విచారణ జనవరి ఏడుకు వాయిదా



**హైదరాబాద్ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ..మిగతా 2లో

## ఏపీ ఫైబర్ నెట్‌లో అడ్డగోలు నియామకాలు

- 410 మందిని తొలగించాలని నిర్ణయం
- రామ్‌గోపాల్ వర్మకు చెల్లించిన కోటి 15 లక్షల వాపస్‌కు నోటీసు
- ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి



2

## నిమిషానికి 158 బిర్యానీల ఆర్డర్

- 97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు
- ఆన్‌లైన్ ఫుడ్ ఫుడ్ డెలివరీలో బిర్యానీదే టాప్ ప్లేస్
- 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో దోశ



2

## రెవెన్యూ అధికారులపై కబ్జాదారుల దాడి

**జవహర్ నగర్ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఒకవైపు కాప్రా ఎమ్మార్వో హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 655లో ఆ ప్రభుత్వ భూముల అక్రమ నిర్మాణాలను కూల్చడానికి వెళ్లిన రెవెన్యూఅధికారులపై విరుచుకుపడిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల దాడిలో ఆర్.ఐ రమేష్‌కు తీవ్ర గాయాలుకావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది .అనంతరం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో దాడి చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై (వడ్డెర వెంకటేష్ శ్రీను,) ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటనలో రెవెన్యూ సిబ్బంది సైతం గాయాల పాలయ్యారు.

## అంబేద్కర్‌పై బీజేపీకి ద్వేషం

క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడిరచారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిరదని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

## చదువుకున్న గృహిణులకు... వర్క్ ఫ్రమ్ హోమ్

అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని., ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో ఐదు చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశిరచారు.

## మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

మొదటి పేజీ తరువాయి...

ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూల్కై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు.

# పుష్ప వివాదానికి త్వరలో ముగింపు

మొదటి పేజీ తరువాయి...



అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోంది. మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారని వివరించారు. నిర్మాతతో తోపాటు డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి బాలుడిని పరామర్శించారు. శ్రీతేజ్ రికవరీ అవుతున్నాడని తెలిపాడు. రేవతి మరణం పట్ల బాధను వ్యక్త పరిచారు. కావాలని ఎవరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని తెలిపారు. అలాగే రేవతి కుటుంబం కూడా వినోదం కోసమే థియేటర్‌కు వెళ్లారని అన్నారు. రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్‌ను కలుస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు ఛైర్మన్‌గా బాధ్యత తీసుకుంటా అని అన్నారు. ఇటీవల తెలుగు సినిమా పరిశ్రమను మరింత పెద్దదిగా చేయటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఆలోచనలు ఉన్నాయని దిల్ రాజు చెప్పుకొచ్చారు. నిజానికి 2014లోనే టాలీవుడ్ అభివృద్ధికి భూములు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా దశాబ్ద కాలంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కానీ గతేడాది సీఎం రేవంత్ రాకతో ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించారు. ఇదిలావుంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని, అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు. మైత్రి మూవీస్ వారు రూ. 50 లక్షలు ఇచ్చారని, సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఇదిలా ఉండగా, సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్‌ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చిన పోలీసులు ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9, ఏ10గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు.

### వందేభారత్‌లో స్లీపర్ కోచ్
# ట్రయల్ రన్ విజయవంతం

**న్యూఢిల్లీ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చెన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది. ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు, తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.

**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..**

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నట్లు తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.



## ఛాంపియన్స్ ట్రోఫీ-2025 షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం**

**కరాచీలో న్యూజిలాండ్ , పాకిస్తాన్‌ల మధ్య మొదటి మ్యాచ్**

**మార్చి 9న జరగనున్న ఫైనల్ సమరం**

**న్యూఢిల్లీ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. మినీ వరల్డ్ కప్ గా భావించే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం (డిసెంబర్ 24) ప్రకటించింది. ఈ మేరకు ఐసీసీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను రిలీజ్ చేసింది. నిజానికి ఈ టోర్నీ షెడ్యూల్ ఇప్పటికే విడుదలై ఉండాల్సింది. కానీ టోర్నీ నిర్వహణ విషయంలో భారత్, ఆతిథ్య పాకిస్థాన్ మధ్య నెలకొన్న గందరగోళం కారణంగా ఈ షెడ్యూల్ విడుదల కాలేదు. ఎట్టకేలకు ఈ రెండు దేశాల డిమాండ్లను పరిగణలోకి తీసుకున్న ఐసీసీ మంగళవారం టోర్నీ అధికారిక షెడ్యూల్ ను రిలీజ్ చేసింది .ఈ టోర్నీలో ఫైనల్‌తో కలిపి మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 8 జట్లు ఈ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. ఈ 8 జట్లను 4-4 ప్రకారం 2 గ్రూపులుగా విభజించారు. ICC విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ న్యూజిలాండ్, ఆతిథ్య పాకిస్తాన్ జట్ల మధ్య కరాచీ వేదికగా జరుగుతుంది. మార్చి 9న ఫైనల్ జరగనుంది. టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఇక టోర్నీలో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్-పాకిస్థాన్‌ల మధ్య హైవోల్టేజీ మ్యాచ్ జరగనుంది. లీగ్ రౌండ్‌లో చివరి మ్యాచ్‌లో భారత్ మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది.

**ఐసీసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం..**

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్ బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ రోహిత్ సేన ఫైనల్‌కు చేరితే అది కూడా లాహోర్‌లో కాకుండా దుబాయ్‌లో జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు రిజర్వ్ డేని నిర్ణయించారు. మార్చి 9న ఫైనల్ జరగకపోతే మార్చి 10న మ్యాచ్ జరగనుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ కు రిజర్వ్ డే లేదు. అన్ని ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి.

# మళ్లీ పిలిస్తే రావాలి

మొదటి పేజీ తరువాయి...

వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా అల్లు అర్జున్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని, దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్టు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు. హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే అల్లు అర్జున్ కేసు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే గాక, దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం చిక్కడపల్లి పోలీసులు హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలను కుంటున్నాయని ఆరోపించారు. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని, పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడిన వారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారంటూ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొంటానని ప్రకటించారు.

## దేశవ్యాప్తంగా శ్రీవారి కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి...


వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడిరచారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. రెండు కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులకు అందించే సేవలపై, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. తిరుమలలో వున్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తామని తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తామని టీటీడీ ఈవో తెలిపారు. మీడియా సమావేశంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు పాల్గొన్నారు.

## ఏపీ ఫైబర్ నెట్‌లో అడ్డగోలు నియామకాలు

**అమరావతి డిసెంబర్ 24(నిఘా న్యూస్):** ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు ఉండటంతో కార్పొరేషన్‌లో 410 మంది ఉద్యోగులను తొలగించే విధంగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నామని ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఫైబర్ నెట్‌లో 410 మంది ఉద్యోగులను తొలగించటానికి నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడిరచారు. 2016-19 మధ్య 108 ఉద్యోగులతో నడిపామని.. 10 లక్షల కనెక్షన్లు అప్పట్లో ఉన్నాయని, 2019-24 మధ్య వైసీపీ సమయంలో ఉద్యోగులను 1360కి పెంచారని, అయినా సంస్థ బిజినెస్ పెరగలేదు, నష్టాలు వచ్చాయని ఆయన తెలిపారు. కనెక్షన్లు ఐదు లక్షలకు పడిపోయాయని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో వచ్చిన ఉద్యోగులు అందరూ ఎంపీ అవినాష్ రెడ్డి సహా మరికొందరు నేతల సిఫార్సుతో వచ్చారని, అవసరం లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిపారని ఆయన విమర్శించారు. ఆఫర్ లెటర్, అపాయింట్‌మెంట్ కూడా లేకుండా ఉద్యోగాలు ఇచ్చారని మండిపడ్డారు. లీగల్ సర్వీస్ కూడా మొత్తం పరిశీలించామని ఆయన తెలిపారు. ఉద్యోగస్తుల విషయంలో ఇబ్బంది లేదని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉద్యోగులను మాత్రమే తొలగిస్తున్నామన్నారు. అడ్డగోలుగా తొలగించటం లేదన్నారు. ఎగ్జిట్ ఫార్మాట్ ద్వారా ప్రొసీజర్ ద్వారా మాత్రమే ఉద్యోగుల తొలగింపు చేస్తున్నామన్నారు. 410 మంది ఉద్యోగులను ప్రొసీజర్ ప్రకారం మాత్రమే తొలగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఉద్యోగాలు ఇక్కడ ఉంటాయి తప్ప, ఉద్యోగులు ఎక్కడో ఉంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షతో ఉద్యోగాలు తొలగించటం లేదన్నారు. ప్రొసీజర్ ప్రకారం నియామకాలు జరగటం లేదని, రెండు వేల కోట్లకు పైగా అప్పులు సంస్థకు ఉన్నాయని మండిపడ్డారు. ఉద్యోగం తొలగింపుకు గురైన వారు ఎక్కువ చేస్తే వారి నుంచి జీతాల రికవరీతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. జీతాలు ఇచ్చిన వారు ఎవరైనా వివరణ కోసం నోటీసు ఇస్తామన్నారు. మాజీ ఎండీ నుంచి రికవరీ చేయటానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రామ్ గోపాల్ వర్మ వ్యూహం సినిమా చెల్లింపులపై ఛైర్మన్ జీవీ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో రాంగోపాల్ వర్మకు రూ.కోటి15లక్షల రూపాయలు అక్రమంగా చెల్లించారని అన్నారు. రాంగోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చిన డబ్బు చెల్లించేందుకు 15 రోజులు సమయం ఇచ్చామన్నారు. నిర్ణీత గడువులోగా డబ్బు చెల్లించకపోతే వర్మపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. మరో 200 మంది ఉద్యోగుల అపాయింట్‌మెంట్లను పరిశీలిస్తున్నామని, 200 మంది ఉద్యోగులను మరి కొద్ది రోజుల్లో తొలగింపునకు చర్యలు ఉంటాయన్నారు.

## నిమిషానికి 158 బిర్యానీల ఆర్డర్

**న్యూఢిల్లీ డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** అది పార్టీ అయినా సందర్భం ఏదైనా అందరికి మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైన్‌ఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆధిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ చండీగఢ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం



రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

## కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన వారికి కోటి 60 లక్షల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఆయన కోరారు. నాచారం డివిజన్ లో 18 మంది మల్లాపూర్ డివిజన్లో 26 మంది మీర్పేట్ డివిజన్లో 10 మంది, ఉప్పల్ డివిజన్ లో 41 మంది, చిలుకానగర్ డివిజన్ లో 16 మంది, హబ్సిగూడ డివిజన్ లో 5 మంది, రామంతపూర్ డివిజన్ లో 44 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా మంగళవారం పంపిణీ చేశారు. ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గీత, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి, ప్రభుదాస్, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండేటి వారి ఉచిత వైద్య శిబిరం




**తుక్కుగూడ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** కందుకూరు గ్రామంలో కొండేటి తుక్కుగూడ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గ్రామంలోని మహిళలు, గర్భినీలు, సంతాన లేమితో బాధపడుతున్న దంపతులు గైనకాలజిస్ట్, ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ డా.సౌమ్యశ్రీని సంప్రదించారు. మధుమేహం షుగర్, బిపి.థైరాయిడ్ వంటి వ్యాధులకు డా.ప్రమోద కుమార్ ఎంబిబిఎస్ డయాబెటాలజిస్ట్ ని సంప్రదించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ హాస్పిటల్ లో ప్రతి శుక్రవారం గైనకాలజీ, సంతానలేమి స్త్రీలకు ఉచిత ఓ.పి ఉంటుందన్నారు. ప్రతి సోమవారం షుగర్, బి.పి,థైరాయిడ్ పై ఉచిత ఓ.పి.సౌకర్యం ఉంటుందన్నారు. అన్ని వైద్య పరీక్షలపై 20 శాతం డిస్కౌంట్ సదుపాయం ఉంటుందని తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బోక్క జంగారెడ్డి, కొండేటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య, సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎంపీటీసీ సురసాని రాజశేఖర్ రెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్, సరికొండ పాండు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ లో క్రిస్మస్ కేకుల పంపిణీ

### మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి



**అమీన్పూర్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చర్చిలకు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మంగళవారం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అందజేసిన కేకులను పంపిణీ చేశారు. క్రైస్తవులందరూ ఆనందోత్సాహాలతో భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, మహిపల్ రెడ్డీ, నాయకులు కొల్లూరి యాదగిరి, చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తుల జోలికి వస్తే సహించేది లేదు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** వీధి వ్యాపారస్తులకు జోలికి వస్తే సహించేది లేదని కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఇటీవల కెపిహెచ్బి కాలనీ 9వ ఫేజ్ నుంచి 5వ ఫేజ్ వరకు ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు దుకాణాలను డబ్బాలను తొలగించడం దౌర్భాగ్యమైన చర్య అని ఆయన ఆరోపించారు. మంగళవారం దుకాణాలు కోల్పోయిన బాధితులను ఆయన కలిశారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక జిహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారులను ఉసిగొల్పివారిజీవనోపాధికి ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి చర్యలకు ఎప్పుడు పూనుకోలేదని ఆయన గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేకానికి కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ బాబురావు సాయిబాబా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దృష్టికి రియల్ ఎస్టేట్ సమస్యలు

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హామీ

### అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. రియల్ ఎస్టేట్ సజీవంగా ఉండాలి అంటే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంద ని ,అదేవిధంగా హౌసింగ్ బోర్డు ద్వారా నూతన కాలనీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ ను బలోపేతం చేద్దామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్ రియాజ్ కాటేపల్లి జనార్ధన్ సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి, సుజాత, వనజ, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి, వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీకి.. 108 వాహనం వచ్చే మార్గం చూపండి

**శ్రీకాకుళం, డిసెంబరు 24 (నిఘా న్యూస్):** టెక్కలి మండలం స్థానిక ఎన్టీఆర్ నగర్ కి పోలీస్ స్టేషన్ వెనుక భాగం నుండి రోడ్డు మార్గం లేనందున అత్యవసర సమయంలో 108 వాహనాలు ఎన్టీఆర్ నగర్ లోపలికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకి ప్రభుత్వ అధికారులకు కలిసి విన్నవించినా సమస్యకి పరిస్కారం దొరకలేదన్నారు. అనారోగ్య కారణాల వల్ల అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ రాక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు స్పందించి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలోనైనా రోడ్డు మార్గం చూపుతారని ఎన్టీఆర్ నగర్ ప్రజలు విన్నవించుకున్నారు. గతంలో ఆదిత్య కల్యాణ మండపం పక్కనుండి గ్రావెల్ రోడ్డు ఉండేది. ఈ మార్గాన్ని దేవాదాయ శాఖ కంచె వేయడం జరిగింది. కొంతకాలం పోలీస్ స్టేషన్ పక్కనుండి రాకపోకలు సాగించేవారు.ఆ మార్గాన్ని కూడా పోలీసు శాఖ వారు కంచె వేయడంతో స్కూలుకు వెళ్లే పిల్లలు, హాస్పిటల్ కి వెళ్లే రోగులు,బస్టాండ్ కి వెళ్ళే ప్రజలు,నిత్యావసర సరుకులు కొనుగోలు చేయుటకు స్థానికులు చుట్టూ తిరిగి ఇబ్బంది పడుతూ వెళ్లాల్సి వస్తుంది. స్థానిక మహిళలు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, టెక్కలి అభివృద్ధికి కంకణం కట్టుకున్న రాష్ట్ర మంత్రి



కింజరాపు అచ్చన్నాయుడు పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న ఎన్టీఆర్ కాలనీపై దృష్టి పెట్టి రహదారి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని మహిళలు కోరుతున్నారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్న దశాబ్ద కాలంగా ఎవరూ పట్టించుకోవడం లేదు. దయచేసి మా ఈ సమస్యకి మంత్రి అచ్చన్న పరిష్కారం చూపుతారని వారు ఆశిస్తున్నారు.

# పెదరామాపురంలో రెవిన్యూ సదస్సు

### సమస్యల పరిష్కారానికి కృషి: తహసిల్దార్ నిత్యానంద బాబు

**చంద్రగిరి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** పాకాల మండలం పెద్దరామాపురం పంచాయతీలో మంగళవారం గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమం తాసిల్దార్ నిత్యానంద బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఏ.డి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో పెదరామాపురం పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అనంతనేని బాలాజీ, టిడిపి నేత అనంతనేని బుల్లి నాయుడు, ఐ-టీడీపీ మండల అధ్యక్షుడు అనంతనేని మోహన్ కృష్ణ లు విచ్చేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి మీ భూమి-మీ హక్కు రెవిన్యూ సదస్సు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. ఇది ప్రజలందరి ఆశయాల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నరు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని అన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేసిందని గుర్తు చేశారు. రెవెన్యూ సదస్సుల ముఖ్య




ఉద్దేశం రైతు సమస్యలు,భూ కొలతల్లో తేడాలు,సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు,సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు,రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు,అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై వినతులు తీసుకుని పరిష్కారం చూపుతారని వివరించారు.ఈ రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో డి.ఐ చంద్రబాబు, ఎ.ఓ పుష్పావతి,ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షుడు శ్రీనివాసులు, దాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు


**శ్రీకాకుళం, డిసెంబరు 24 (నిఘా న్యూస్):** వాడవాడలా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు అన్నారు. నరసన్నపేటలో సిపిఐ శత వార్షికోత్సవాల్లో భాగంగా అరుణ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు నెయ్యల నారాయణరావు ఎగురవేశారు. అనంతరం కొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సాధనలో సిపిఐ అగ్రగామిగా నిలిచిందని, దున్నేవానికి భూమి దక్కాలంటూ ఉద్యమం చేసిందని,భూ సంస్కరణల చట్టం కోసం పోరాడి లక్షలాది ఎకరాలు భూ పంపిణీ చేసిందని అన్నారు.కార్మిక చట్టాలు, హక్కుల సాధనకు కనీస వేతనాల అమలకు సిపిఐ పోరాడిందని, కార్మిక, కర్షక, రైతాంగ, మహిళా, విద్యార్థి,యువజన హక్కుల సాధనకై సిపిఐ నిర్విరామంగా పోరాటం చేసిందని అన్నారు. భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్ళ చరిత్ర ఉందని, ప్రజా పోరాటాల కోసం సిపిఐ దశల వారి ఉద్యమాన్ని చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు



నెయ్యల మధుసూదన రావు,సింహాద్రి భాస్కరరావు,వసంతరావు, మోహన్, రాములమ్మ, దశరద, దాలిశెట్టి తదితరులు పాల్గున్నారు.

# ప్రతి కుటుంబం నుండి ఓ వ్యాపారవేత్త ఎదగాలి

- యువత అభివృద్ధి కోసమే స్కిల్ డవలప్మెంట్ కేంద్రాలు
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, డిసెంబరు 24 (నిఘా న్యూస్):** నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికే నైపుణ్యాభివృద్ధి సంస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందని కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని నాగావళి హెూటల్లో ఎపీ స్టేట్ స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హెచ్ ఆర్ కాంక్లేవ్ ప్రోగ్రామ్ మంగళవారం నిర్వహించారు.స్కిల్ డెవలప్మెంట్ సంస్థలో యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. నిరుద్యోగులు ఉద్యోగ అన్వేషణలోనే సమయం వృధా చేయకుండా ప్రతీ ఒక్క కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ఉద్దేశ్యమన్నారు. యువత నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవడం ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలను సులువుగా పొందవచ్చునని తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు,శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, శ్రీకాకుళం జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

### క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. దశాబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అతిక్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**నిజాంపేట్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన సంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది పేదలకు ఆపన్న హస్తంగా ఉందని అలాగే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే నిజాంపేట్ రెండు కళ్ళు స్వర్గీయ కిష్టారెడ్డి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కరెంటు కోత లేకుండా సబ్ స్టేషన్ పాఠశాలల రోడ్లుకు మహర్దశ కల్పించారు. అలాగే శాసనసభ్యులుగా గెలుపొందిన పట్లోళ్ల సంజీవరెడ్డి, రెవెన్యూ మండలాన్ని మండల ప్రజా పరిషత్ గా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లింగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాల శంకర్ నారాయణరెడ్డి సప్తగిరి, బేతయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా రాంబాబు



**శ్రీకాకుళం, డిసెంబరు 24 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా ఎస్సీ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా లావేరు మండలం గురుగు బెల్లి గ్రామవాసి దండాసి రాంబాబు (జాన్) ను ఎంపిక చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసులో ఆ ఉత్తర్వులు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దండాసి రాంబాబు దళిత సామాజిక వర్గమునకు చేసిన సేవను గుర్తిస్తూ ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు.నా జాతి దళిత ప్రజల కోసం మరిన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దండాసి రాంబాబు ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఎంపిక పట్ల బి.మురళీ కృష్ణ సీనియర్ న్యాయవాది, ప్రెసిడెంట్ ఎస్ సి అండ్ ఎస్ టిజిల్లా న్యాయవాదులు అసోసియేషన్,శ్రీకాకుళం, కె.జీవరత్నమ్, పి.ఎస్.గాంధి, పొన్నాడ రాము, జె.శ్రీను,ఎమ్ ఢిల్లీశ్వరరావు, న్యాయవాది ఎర్ర చలపతిరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పూత దశలో సస్య రక్షణపై రైతులకు శిక్షణ

### ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ




**చంద్రగిరి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ మొరవపల్లి గ్రామంలో మంగళవారం మామిడిలో పూత దశలో పాటించవలసిన సస్య రక్షణ పద్ధతుల గురించి ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మామిడిలో కొన్ని తోటలలో పుల్లూర,ఖాదర్ రకాలలో పూత ముందుగా రావడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ఉద్యానశాఖ శాస్త్రవేత్తలు సూచించిన తెగులు పురుగు మందులను మాత్రమే పిచికారీ చేయాలని వివరాలకు సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని రైతులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు పి.దేవకీ,ప్రకృతి వ్యవసాయం సి.అర్.పి.రాధా కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగలకే ఇవ్వాలి



నారాయణఖేడ్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): ఎస్సి లలో మాదిగల జనాభా అత్యధికంగా, దాదాపు యాభై వేల ఓట్లు ఉన్న మాదిగ సామాజిక వర్గం, జనాభా దామాషా ప్రకారం ఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగ కులానికి కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ అలిగే జీవన్ అన్నారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సి లలో ఉన్న మాదిగలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు. నియోజకవర్గంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అని, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాదిగ కులానికి ఇవ్వాలని ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవ రెడ్డిని కోరారు. మాదిగలు రాజకీయంగా ఆర్థికంగా సామజికంగా వెనుకబాటుకు గురయ్యారని అన్నారు. ఈ నెల 26 నుండి గ్రామాలలో చైతన్య సదస్సులు నిర్వహించి, జనవరి లో ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగతో తహసీల్దార్ గ్రౌండ్ లో మాదిగల శక్తి ప్రదర్శన,భారీ భహిరంగ సభ నిర్వహిస్తామని అలిగే జీవన్ తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన ఆటో యూనియన్ నాయకులు



ఉప్పల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): నాచారంకు చెందిన బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం ఉప్పల్ లోని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నాచారం 6 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పై ప్రజల నమ్మకం, విశ్వాసం, ప్రేమ ఎంతగానో పెరిగిందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలోగడ్డం శ్రీనివాస్, కె.శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్, వి.మల్లికార్జున్, సి.రాజు బి.లక్ష్మణ్, బిక్షపతి, నరసింహ, ఎం.డి.హాజీ, బి.శ్రీకాంత్, ప్రతాప్ రాజు, రఘు గౌడ్, ఎ.నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, జి.జంగీ, నవీన్ రావు, సునీల్ కుమార్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## మానవాళి అభ్యున్నతికి రామాయణం ఆదర్శం



పత్తికొండ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి, మానవత్వపు పరిమళాలు వెదజల్లే శ్రీమద్రామాయణం ఈ జాతి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి చేసిన సంగీత భరిత ధార్మిక ప్రవచనం భక్తులను అలరించినది. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు వీరరాజు, ఆర్ ఎస్.ఎస్.ప్రముఖ్ రామలింగయ్య, జి.వేంకటేశ్వర్లు, విష్ణు సహస్రనామ బృందం అధ్యక్షులు విజయలక్ష్మీ ,కురువ గిడ్డయ్యతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతకు కష్టం



బెల్లంకొండ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): అకాల వర్షంతో అన్నదాతలకు దిగులు పట్టుకొంది. చేతికొచ్చిన పంట నోటిదాకా రాదేమోనని భయాందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండల కేంద్రంలో పలు గ్రామాల్లో చిరుజల్లులతో వర్షం కురిసింది. మంగళవారం ఉదయం నుంచి చిరుజల్లుల వర్షం కురవడంతో అన్నదాతల గుండె గుబేలుమంటోంది. పలు గ్రామాల్లో నూర్పిడి చేసిన ధాన్యం రాశులు వర్షానికి తడిసి పోయింది. పంటను దాచుకొనేందుకు రైతులకు కల్లాల్లో, ఆర పెట్టి (వరి కుప్ప) వేశారు. వర్షం ఒక్కసారిగా రావడంతో ధాన్యం రాశులు తడిసి పోవడంతో రైతులు వాటిని ఆర పెట్టుకొని పరదాలు సాయంతో పంటను కాపాడుకొనేందుకు పరుగులు తీస్తున్నారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వేసిన వరి, పంటతీత పూర్తయి నూర్పిడి పనులు జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో వరిపంట కోత దశకు వచ్చింది. ఈ తరుణంలో వర్షం పడడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వర్షాలకు పంట నాణ్యత దెబ్బతిని మార్కెట్లో ధర పడిపోయే ప్రమాదం ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని గ్రామాలలో తదితర ప్రాంతాల్లో తడిసిన ధాన్యాన్ని, ఆర పెట్టుకొంటున్నారు. ఇప్పటి వరకు పెద్దనష్టం జరగకపోయిన ఇకపై వర్షం పడితే రైతులకు అపార నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లాలి ఫ్లాష్ మాప్స్ కార్యక్రమం



శ్రీకాకుళం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాకుళం నగరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా 43వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఫ్లాష్ మాప్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. హరీష్ మాట్లాడుతూ విద్య రంగంలో ఉండే సమస్యలపైన విద్యార్థుల హక్కుల కోసం మాత్రమే కాకుండా సమాజాన్ని చైతన్య పరిచేందుకు సామాజిక స్పృహ కలిగినటువంటి సంఘం ఎస్ఎఫ్ఐ సంఘం అని అన్నారు.దానికోసమే మాదగ ద్రవ్యాల రహిత సమాజం కోసం,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని చెప్పి,ప్రభుత్వ రంగ సమస్యలు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ శ్రీకాకుళం నగరంలో ముఖ్యమైన కూడలు వద్ద డాన్స్ కార్యక్రమం ద్వారా సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేన్నామని అన్నారు. నేటి సమాజంలో మాటకు ద్రవ్యాల వాడకం, యువత మత్తు బారిన పడడం చాలా బాధాకరమని వాటి బారిన పడకుండా విద్యార్థుల్లో చైతన్య పరిచేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం మహిళా సాధికారత కోసం వాగ్దానాల్లోనే తప్ప వాస్తవాల్లో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వీటి సాధన కోసం ఎస్ఎఫ్ఐ ఎంతగానో పోరాడుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ లో కీలక మైనటువంటిది వైజాగ్ స్టీల్ ప్లాంట్ అని ప్రైవేటీకరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శరవేగంగా అడుగులు వేస్తున్నాయని అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అది ప్రైవేటీకరణ అయితే యువతకు ఉపాధి అవకాశాలు నిర్వీర్యం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు చిన్నారావు దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి అంటేనే క్రమశిక్షణ

## గమ్యం స్కూల్‌లో ఎన్‌సీసీ నేవల్ వింగ్ ప్రారంభం




పెదపూడి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్లో మంగళవారం ఎన్‌సీసీ నేవల్ వింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కర్రి శివారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథులుగా కాకినాడ నుండి 6(ఎ)నావల్ యూనిట్ 5(ఎ) కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ అక్షయ్ అరుణ్, అలాగే మండల విద్యాశాఖ అధికారి(2) సి వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వల గావించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎన్‌సీసీలో పాల్గొనడం విద్యార్థులకు గొప్ప అవకాశం అని, ఇది భవిష్యత్తులో కెరీర్ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని క్రమశిక్షణ ఐకమత్యం అంటేనే ఎన్ సి సి అని పేర్కొన్నారు. కరస్పాండెంట్ శివా రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా తమ పాఠశాలకు ఎన్‌సీసీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులు భవిష్యత్ లో విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లతో కలిగే ప్రయోజనాలను ఆయన విశ్లేషించారు. గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ చుట్టుపక్కల ప్రైవేట్ పాఠశాలల్లో ఎన్‌సీసీ అందుబాటులో లేకపోవడం గమనార్హమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గమ్యం పాఠశాల ప్రిన్సిపాల్ కె.విశ్వేశ్వర రాజు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఎస్.వి.కృష్ణా రెడ్డి, కె.సత్యనారాయణ రెడ్డి కె.సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా తీరుపై నిరసన



జగిత్యాల, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): లోక్ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన విమర్శలకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాడి నర్సింగరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ,జిల్లా యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. మొదటగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పైన కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోనీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,దేశ ప్రజలు అంబేద్కర్ ను భగవంతుని స్వరూపంగా భావిస్తారనీ, ఉన్నతస్థాయి పదవిలో ఉండి అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమైన, ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వ్యతిరేకుల తీరును ఖండించాలనీ, వివిధ కులమతాలు సంస్కృతులు భాషలతో ఉన్న భారతదేశాన్ని ఐకమత్యంగా ఉంచి రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్, దేశానికి మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్. బడుగు బలహీన వర్గాలకు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు.

# నేడు బిజెపిలో చేరనున్న వైసీపీ నేతలు




గోకవరం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): గోకవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. ఇటీవలే వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పదవికి పార్టీకి వరసాల ప్రసాద్ రాజీనామా చేయగా అయన బాటలోనే అనుచరుడు టౌన్ ఎస్సి సెల్ కన్వీనర్ మందపాటి సతీష్, రాజీనామా చేసారు. తాజాగా గోకవరం మండల మహిళా అధ్యక్షులురాలు గౌడ్ లక్ష్మి, రంప యర్రంపాలెం వైసీపీ సీనియర్ నాయకుడు ఉంగరాల ఆది విష్ణు పార్టీకి రాజీనామా చేసారు. స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మంగళవారం వారి ఇరువురు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ లక్ష్మి మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ప్రజలు, హిందూ ధర్మ పరిరక్షణ కోసం చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయన వెంట బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. కంబాల శ్రీనివాసరావుతో కలిసి హిందూ ధర్మ పరిరక్షణకు, గోకవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. అనంతరం రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న కంబాల శ్రీనివాసరావు అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. 25వ తేదీన ఆయనతో కలిసి బిజెపిలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈరోజు మన భారతదేశం ఇంత ప్రతిష్టాత్మకంగా ఉందంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కారణమని అన్నారు. దేశ అభివృద్ధి నరేంద్ర మోడీ వల్లే సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు వరసాల ప్రసాద్ మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదివేల మందితో.. నేడు బీజేపీలో చేరుతున్న కంబాల



గోకవరం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఈ నెల 25వ తేదీన భారతీయ జనతా పార్టీలోకి చేరుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సుమారు పదివేల మందితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. దీనికి సంబంధించి గోకవరంలోని తంటికొండ రోడ్డు సీఎండీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు ఇప్పటికే దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అక్కడక్కడ జరిగే బహిరంగ సభ తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో జరగడం విశేషం.ఈ సభకు వచ్చేవారి కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు, తాగునీరు, చిన్న పిల్లలతో వచ్చే వారు ఇబ్బంది పడకుండా పాలు తదితర ఏర్పాట్లు కల్పిస్తున్నారు. గోకవరం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలన్ని కాశాయ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల మతాల కతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంట్లో కార్యక్రమంగా భావించి సభకు హాజరై విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ట మంగరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ఏకశిల స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు క్యాంపాస్ ఇంచార్జి శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

*-ఇటిక్యాల, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):*

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలని బీఎస్పీ, డిబీఎఫ్ ర్యాలీ



హనుమకొండ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసనలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని దానికి అమిత్ షా వ్యాఖ్యలే నిదర్శనం అని తెలిపారు.

## తల్లిదండ్రుల కలలను యువత నిజం చేయాలి

- మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం.
- వ్యసనాలకు దూరంగా ఉందాం
- వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఉత్తర తెలంగాణ చైర్మన్ సాప పండరి వెల్లడి




ముథోల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): ముథోల్ మండల కేంద్రంలోనిరబింద్ర హై స్కూల్ విద్యార్థులకు మత్తు పానీయాలపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని, మన పైన పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని, సిగరెట్, గంజాయి, గుట్కా, తంబాకు, వైన్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతున్నారని, తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బైంసా మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్ తదితరులు ఉన్నారు.

## పెబ్బేరు ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు



పెబ్బేరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వనపర్తి జిల్లా వైద్యాధికారి అల్లే శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పెబ్బేరు ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడిసిన్ స్టాక్,ఓపీలను, ల్యాబ్ టెస్టుల నిర్వహణ, ఆసుపత్రిలో నిర్వహించే పలు రకాల రికార్డులు,సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు, రికార్డుల నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాకేష్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ పార్వతి,ఫార్మసిస్ట్ కుమారి,రాజేష్ గౌడ్ ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సౌలభ్యంపై అవగాహన

### పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ



ఉప్పల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్): ఉప్పల్ ప్రాంతీయ పౌరసరాల కార్యాలయం లో మేడ్చల్ జిల్లా పౌర సరపరాల అధికారి ఆధ్వర్యంలో కాప్రా వినియోగభారతి తెలంగాణ అధ్యక్షుడు సంఘ రమేష్ బాబు నేతృత్వంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్లు, పౌర సరఫరాల డీలర్లు, తూనికలు కొలతలు అదికారి సత్యనారాయణ, వినియోగదారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అంశం "వినియోగదారుల న్యాయపాలనకు, డిజిటల్ వర్చువల్ సౌలభ్యం" అంశం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహాయ సరఫరాల అధికారులు, ఉప్పల్ బాలానగర్, మేడ్చల్ ఉప తహసీల్దార్లు, మేడ్చల్, బాలానగర్ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగిత్యాల, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం నూతనంగా నియామకం అయిన వార్డు అధికారులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో పట్టణాన్ని రాష్ట్రంలో ముందువరుసలో ఉండే విధంగా చిత్త శుద్ధితో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి,కమిషనర్ చిరంజీవి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారికి గ్రామ యువకుల ఆర్థిక సాయం



**పెబ్బేరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారి నందినికి పెబ్బేరు మండలం స్థానిక సూగురు గ్రామ యువకులు 21వేల ఆర్థిక సహాయం అందజేశారు.వివరాల్లోకి వెళ్తే, పెబ్బేరు మండలం సూగురు గ్రామానికి చెందిన మాసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో నందిని అనాథగా మారింది. ఆ చిన్నారి వారి అమ్మమ్మ చేరదీయగా, ఆ వృద్దురాలు పేదరికంతో ఉండడంతో. దీనికి తోడు అమ్మమ్మకు కళ్లు కనిపించవు. వీరి పరిస్థితిని చూసి చలించిన గ్రామ యువకులు 21వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి ఆర్థిక సహాయం అందజేసిన యువకులకు ఆ చిన్నారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్వామి యాదవ్, పరమేష్, మహేందర్, శివ, మహేష్, నరేష్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ




**ధర్మపురి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ధర్మారం మండల చామనపల్లి గ్రామంలోని నిరుపేద 20 మందికి దుప్పట్లు (రగ్గులు) ఉచితంగా ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ సౌజన్యంతో పంపించగా 20 మందికి రగ్గులను ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిగుళ్ల అంజిరెడ్డి,కొమ్మ లచ్చయ్య,పనస సాగర్, మారం సాగర్,ఆవుల శ్రీను, బందరి సంజవ్, తదితరులు పాల్గొన్నారు. రగ్గులు పంపించినందుకు కొలుముల దామోదర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ మేడ్చల్ అధ్యక్షులుగా అజహర్



**మేడ్చల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ మేడ్చల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ అజహర్ ఆలీకి ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ కుటుంబ తరపున రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహ్మద్ అజర్ ఆలీ మాట్లాడుతూ తనకు మేడ్చల్ మండల్ అధ్యక్షులుగా నియమించిన ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ సమాజ సేవ చేయాలనే సంకల్పంతో జిల్లాకు సంబంధించిన సమస్యల పైన ఆర్టిఐలు వేయడం, జిల్లాలో రైతులసమస్యలు, దవాఖాన, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు ఏ విధమైన సమస్యలున్న చిత్తశుద్ధితో అంతః కరణ శుద్ధితో తన వంతుగా ప్రయత్నిస్తానని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.-


## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం



**అంబర్ పేట, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు జూలూరి తిరుపతి గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అంబర్ పేట రామంతాపూర్ మణికంఠ సేవా సమితిలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది స్వాములు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాఘవ, తవిటి వెంకటేష్ ముదిరాజ్, మోర పండిత్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, మహేశ్వరి, మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను పూర్తి చేస్తాను

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పునరవాస గ్రామస్తులందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. భైంసా లోని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడారు.సంవత్సరాల తరబడి అప్పటి ప్రభుత్వం స్థలాలు ఇచ్చినప్పటికీ హక్కు పత్రాలు లేకపోవడంతో రుణాలు కావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. 50వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కాళేశ్వరం 28 ప్యాకేజీ పనులకు 320 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని, గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ సి.సి.లైనింగ్ పనులకు 50 కోట్లు, గుండెగాం పునరావాసానికి నిధులు ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారన్నారు.ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, అప్పట్లో 16 మంది డాక్టర్లు ఉంటే ప్రస్తుతం 32 డాక్టర్ల నియమించడం జరిగింద న్నారు. ఏరియా ఆసుపత్రికి 150 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. బ్రహ్మాన్ గావ్ లిఫ్ట్ ఇరిగేషన్, పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడతామన్నారు. కుబీర్ లో 132 /11 కె.వి.సబ్ స్టేషన్, కోలూర్, మహాగాం, పల్సి, గ్రామాల్లో 33/11 కె.వి.సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న 190 చెరువులకు మరమ్మతులు చేయడానికి నిధులు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**ధర్మపురి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో తెలంగాణ ఆహార ఉత్సవం, ఆహార ఉత్పత్తుల వినియోగం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులు భారతీయ సంస్కృతి విభిన్న భాషలు,బిన్న ఆహారపు అలవాట్లలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ తెలిపారు.విద్యార్థులు తెలంగాణతో పాటు భారతదేశం వివిధ రాష్ట్రాలకు సంబందించిన వంటకాలను పిల్లలు స్వయంగా తయారుచేసుకొని,వంటల ప్రాముఖ్యత, ఆహారం వలన కలుగు ఆరోగ్య అవసరాలను వివరించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణ పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి మాట్లాడుతూ మారుతున్న ప్రజల జీవన విధానంలో భారతదేశ, తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడే విధంగా విద్యార్థుల స్థాయి నుండే వివిధ కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించటం జరిగిందన్నారు. ఈ ఆహార ఉత్సవం ద్వారా విద్యార్థులు దేశంలో వ్యాపార వాణిజ్య పంటలపై అవగాహన కల్గుతారని, రైతుల ప్రాముఖ్యత, ఆహారపు విలువలు విద్యార్థులకు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి, జావేద్, రమేష్, తిరుపతి శోభ తరగతి ఉపాధ్యాయులు మమత, ధనలక్ష్మి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చికెన్ షాపులో చోరీ..

# సెల్ ఫోన్ లక్ష రూపాయల నగదు ఎత్తుకెళ్లిన దొంగ





**అంబర్‌పేట, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** అంబర్ పేట బతుకమ్మ కుంటలోని ఓ చికెన్ షాపులో దొంగతనం జరిగింది. షాపులో పనిలో చేరిన ఓ వ్యక్తి మొదటి రోజే చోరీకి పాల్పడ్డాడు. అంబర్ పేట పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిలక్ నగర్ బతుకమ్మకుంటకు మధ్యలో భూక్యా రాజేందర్ అనే వ్యక్తి జేసీ రెడ్డి చికెన్ మార్కెట్ పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా చికెన్ షాపును నిర్వహిస్తున్నాడు. బీహార్ కు చెందిన ఓ 28 సంవత్సరాల వ్యక్తి పని కోసమంటూ అప్పుడప్పుడు ఈ చికెన్ షాపుకు వచ్చి అడిగేవాడు. నేపథ్యంలో ఆదివారం రాత్రి వచ్చి పనిలో చేరాడు. అతని పేరు హార్మన్ అని చెప్పాడు. అతనికి సంబంధించిన గుర్తింపు కార్డు(ఆధార్) ఏమైనా ఉన్నాయా అని రాజేందర్ అడిగితే సోమవారం సాయంత్రం తీసుకొని వస్తానని చెప్పాడు. సరే అని పనిలో చేర్చుకున్నాడు. అనంతరం అదే రోజు రాత్రి పనిమీద రాజేందర్ ఊరికి వెళ్లాడు. అయితే ప్రతి మంగళవారం తాను తీసుకున్న సామాన్లకు సంబంధించి బిల్లు డబ్బులు చెల్లిస్తాడు. అట్టి డబ్బు లక్ష రూపాయలు క్యాష్ కౌంటర్లో పెట్టి మంగళవారం ఇచ్చే వాళ్లకు ఇవ్వాలని యాకుబ్, హరిలకు చెప్పి ఊరికి వెళ్లాడు. రాత్రి షాపులో యాకుబ్, హరిలతో పాటు కొత్తగా పనిలో చేరిన హార్మన్ అనే వ్యక్తి కూడా పడుకున్నాడు. మధ్యరాత్రి దాటిన తర్వాత 1.30 సమయంలో షాపుకు సంబంధించిన కోళ్ల వచ్చాయి. వాటిని తీసుకొని వీళ్లు మళ్లి నిద్రపోయారు. ఆ సమయంలో మెలుకువతో ఉన్న హార్మన్ యాకుబ్, హరి నిద్రలో ఉన్న సమయంలో హరికి సంబంధించిన రూ.40వేల సెల్ ఫోన్, క్యాష్ కౌంటర్లో ఉన్న లక్ష రూపాయల నగదును తీసుకొని పరారయ్యాడు. ఈ విషయమై బాధితుడు అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరా ఆధారంగా నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# జలమండలి జిహెచ్ఎంసి మధ్య.. డ్రైనేజీ కనెక్షన్ వివాదం

- జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా డ్రైనేజీ కనెక్షన్
- జిహెచ్ఎంసి నోటీసులతో డిడి చెల్లించిన ఇంటి యజమాని






**అంబర్ పేట, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని గంగాబౌలి స్టేట్ నెంబర్ -9 కు చెందిన ఓ భవన యజమాని తన ఇంటికి తీసుకున్న డ్రైనేజీ కనెక్షన్ ఇరు శాఖల మధ్య వివాదానికి తెర లేపింది. గంగా బౌలి ప్రాంతానికి చెందిన ఎన్వీఎస్ఎస్ చంద్రశేఖర్ ఇంటికి సంబంధించిన డ్రైనేజీ తరచూ నిండుకునేది. దీనిపై ఆయన జలమండలి సివరేజ్ విభాగానికి ఫిర్యాదు చేయడంతో సిబ్బంది తరచూ వచ్చి మరమ్మతులు చేసేవారు. ఈ క్రమంలో తన ఇంటికి మరో కొత్త డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని ఆయన ఈ నెల 9 వ తేదీ జలమండలి అడిక్ మెట్ సెక్షన్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన జలమండలి డీజిఎం ఈనెల 12న చంద్రశేఖర్ ఇంటికి డ్రైనేజీ కనెక్షన్ ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రభుత్వ నిబంధన ప్రకారం డ్రైనేజీ కనెక్షన్ కోసం రోడ్డును తవ్వడానికి వీలుగా సదరు ఇంటి యజమాని జిహెచ్ఎంసి కి కొంత మొత్తం రుసుము చెల్లించి అనుమతి పొందాల్సి ఉంటుంది. అయితే జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఈనెల 21వ తేదీ శనివారం రాత్రి జలమండలి సివరేజీ విభాగం సూపర్వైజర్, సిబ్బంది సహకారంతో ఇంటి యజమాని నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును తవ్వించి డ్రైనేజీ కనెక్షన్ తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆదివారం ఉదయం యధావిధిగా రోడ్డును సిమెంట్ తో మూసివేసినట్లు తెలిసింది. స్థానికులు ఈ విషయాన్ని కార్పొరేటర్ పద్మ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కార్పొరేటర్ విషయాన్ని జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు తెలియజేశారు. దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి ఈఈ రమేష్ బాబు సోమవారం సదరు ఇంటి యజమానికి నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న ఇంటి యజమాని చంద్రశేఖర్ వెంటనే బ్యాంకుకు వెళ్లి రూ.18,861 డిడిని జిహెచ్ఎంసి కమిషనర్ పేరున చెల్లించాడు. అయితే ఈ డ్రైనేజీ కనెక్షన్ జలమండలి, జిహెచ్ఎంసి శాఖల మధ్య వివాదాన్ని రేపింది. డ్రైనేజీ కనెక్షన్ మంజూరు చేసిన జలమండలి అధికారులు రోడ్డు తవ్వడానికి జిహెచ్ఎంసి కి కొంత మొత్తం చెల్లించి అనుమతి తీసుకోవాలని ఇంటి యజమానికి సూచించాల్సి ఉంటుంది. అయితే ఈ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న సివరేజీ సూపర్వైజర్ రోడ్డు తవ్వకానికి అనుమతి అవసరం లేదంటూ ఇంటి యజమానికి చెప్పి సిబ్బందితో రాత్రికి రాత్రి రోడ్డును తవ్వించి డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. శనివారం రాత్రి రాత్రి డ్రైనేజీ తీసుకుని సోమవారం ఉదయం డిడి చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ఇందులో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి ఖజానాకు డబ్బులు చెల్లించి పనులు చేయించాలని సూచించాల్సిన జలమండలి సిబ్బంది ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. తీరా జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసిన తర్వాత యజమాని హడావిడిగా డిడి చెల్లించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపమే ఈ వివాదానికి దారి తీసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

# ఉరుసు ఉత్సవాలకు సౌకర్యాలు కల్పించండి

### ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేసిన ఉత్సవ కమిటీ



**మల్కాజిగిరి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి గుట్ట పై వచ్చే నెల 13నుండి 21 వరకు జరగనున్న ప్రతిష్ఠాత్మక ఉరుసు ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు చేయించాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు నియోజక వర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మంళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. తాత్కాలిక లైటింగ్స్ 1000 కెపాసిటీ ఎమర్జెన్సీ ఒక ట్రాన్స్ఫార్మర్, మౌలాలి కమాన్ నుండి గుట్ట మీది వరకు రోడ్ల మరమ్మత్తులు, మొబైల్ టాయిలెట్స్, వాటర్ ట్యాంకర్లు మెడికల్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేసి నగర నలు మూలల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు. బల్దియా, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్.బి,విద్యుత్తు శాఖ, డిఎంహెచ్ఓ లతో మాట్లాడారు. అన్ని శాఖల సిబ్బందిని అప్రమత్తం చేసి ఉరుసు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉరుసు నిర్వాహక కమిటీ ఇన్చార్జి సయాద్, రజా అలీ, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు, నవాబ్, మారుతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఏసు బోధనలు ఆచరణీయం

### పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**బెల్లంకొండ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఏసు జన్మించిన ఈ పవిత్ర దినం ప్రతి జీవితానికి పర్వదినం కావాలని ఆకాంక్షించారు. క్రీస్తు బోధనలను అనుసరించి ప్రతి ఒక్కరూ సమాధానంతో జీవించాలన్నారు. ఏసుక్రీస్తు ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలంతా కలిసి సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరారు.

## నాలా నిర్మాణ పనులను పరిశీలించిన ఎంఐఎం



**జల్పల్లి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని నబిల్ కాలనీలో నాలా అభివృద్ధి పనులను కౌన్సిలర్ అహ్మద్ కసాది, మహేశ్వరం నియోజకవర్గ ఎంఐఎం ఇన్చార్జ్ హైమద్ సాదితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హసన్ షా, జాఫర్ బామ్, షేక్ అలీమ్, సయ్యద్ యాహీయా, బాలాపూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఉమర్ బామ్, మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ హామద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో...

### టెక్కలి విద్యార్థి సూర్యకు ద్వితీయ స్థానం




**శ్రీకాకుళం, డిసెంబరు 24 (నిఘా న్యూస్):** రాష్ట్ర రాజధాని అమరావతిలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు,డిజిటల్ సౌలభ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందిన టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి ఏ.సూర్య రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.సర్టిఫికేట్ తో పాటూ పదిహేను వేలు రూపాయిలు నగదు బహుమతి గెలుచుకున్నాడు. కళాశాలకు రాజధాని స్థాయిలో గుర్తింపు లభించినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్ కుమార్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ల్యూక్ పాల్, సమన్వయకర్త తేజోవతి పలువురు అధ్యాపక సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## పేద మహిళకు కుట్టు మిషన్ అందజేత



**పటాన్ చెరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** నిరుపేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఎండి గౌసియా బేగం భర్తను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తనకు అండగా నిలవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరగా, కుట్టు మిషన్ కొనుగోలు చేసి అందించారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ప్రమోద్ గౌడ్, సత్తయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పాలెం, గంగి రెడ్డి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**బెల్లంకొండ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డిపాలెం, గంగిరెడ్డి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో వరి నారుమళ్ళను కంది పంట పొలాలను సందర్శించడమైనది. వరి నారుమడి యాజమాన్యం, విత్తన శుద్ధి ఎరువులు యాజమాన్యం, రైతు గుర్తింపు కార్డులు, వరి పంటల బీమా రూ 630 ఎకరాకు చొప్పున స్థానిక కామన్ సర్వీస్ సెంటర్ లలో రైతులు ఈనెల 31వ తేదీలోగా నమోదు చేయించు కోవాలని కోరారు. ధాన్యం అమ్మ దలచిన రైతులు గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో నమోదు చేయించి తేమ శాతం పరిశీలించుకుని 17 శాతం లోపు తేమ ఉన్నట్లు అయితే ధాన్యం కనీస మద్దతు ధర క్వింట కి ఏ గ్రేడ్ నకు రూ. 2340, బి గ్రేడ్ ధాన్యం నకు రూ.2320 చొప్పున పొందవచ్చని వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు అయ్యప్ప ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువల పై బీజేపీ దాడి

### హామీలను విస్మరిస్తే నష్టం తప్పదు

### మీడియా సమావేశంలో సిపిఐ నేత బాగం

**ఖమ్మం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టుపార్టీ వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో పాత కలెక్టరేట్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ఎర్రకవాత్ నిర్వహించనున్నామని భక్తరామదాసు కళాక్షేత్రం ఆవిర్భా సభ నిర్వహిస్తామని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు.తొలుత ఇందిరానగర్లో ఏర్పాటు చేసిన పైలాను వద్ద శత సంవత్సర ఉత్సవాలకు చిహ్నంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్య పద్మ పాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ స్వాతంత్రానికి




పూర్వమే అనేక నిర్భందాలను ఎదుర్కొన్నదని స్వాతంత్ర సంగ్రామంలోను ఆ తరువాత జరిగిన అనేక పోరాటాల్లోను సిపిఐ అత్యంత కీలక భూమిక పోషించిందని హేమంతరావు తెలిపారు.హక్కుల సాధన, త్యాగాలు కమ్యూనిస్టు పార్టీ సొంతమని త్యాగాలు,రక్తతర్పణంతోనే కమ్యూనిస్టుపార్టీ 99 ఏళ్ళప్రస్తానం కొనసాగిందన్నారు. కాన్పూర్, ఫెషావర్, విశాద సహా అనేక కుట్ర కేసులను ఎదుర్కొన్నదని మహత్తర తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువార్ణాక్ష లిఖితమని హేమంతరావు తెలిపారు. ప్రజలకోసం కమ్యూనిస్టులు చేసి పోరాటాల ఫలితంగా భూ సంస్కరణలు అమలు అయ్యాయని బ్యాంకుల జాతీయ కరణ జరిగిందని ఇటీవల కాలంలో జాతీయ ఉపాధి హామీపథకం, సమాచార హక్కుచట్టం,8 గంటల పనివిధానం అనేక హక్కులు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడిన కారణంగా పాలకులు హక్కులను అరించి వేస్తున్నారని ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని హేమంతరావు తెలిపారు. భారత రాజ్యాంగ రచనపై కమ్యూనిస్టుల ప్రభావం ఉందని అందుకే సమాన హక్కులు, సంక్షేమపథకాలు రాజ్యాంగంలో పొందుపర్చపడా యన్నారు. ఇప్పుడు బీజేపీ రాజ్యాంగ విలువలపై దాడీ చేస్తున్నదని మౌళిక సూత్రాలను మార్చేందుకు ప్రయత్నిస్తు హిందుత్వ ఎజెండాను ముందుకు తెస్తుందన్నారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,యర్రాబాబు, ఎస్.కె.జానిమియా కొండపర్తి గోవిందరావు ,సిద్దినేని కర్ణ కుమార్ పాల్గొన్నారు.

## ఈత చెట్లు నరికివేత పై ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు



**కోరుట్ల, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** కోరుట్ల మండలం చిన్న మెట్ పెల్లి గ్రామంలో ఈత చెట్లను నరికి వేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అప్కారి ఎస్ఐ లక్ష్మణ్ కుమార్ వినతి పత్రం గౌడ సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఏపూరి శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి రామ గౌడ్, నాయిని శ్రీనివాస్ గౌడ్, బొల్లపెల్లి గౌడ్, దికొండా రాజ నరసయ్య గౌడ్, చిన్న మేట్ పల్లి గౌడ సంఘం అధ్యక్షులు, బండి భూమయ్య, సింగిల్ విండో చైర్మన్, మోత్కూరి సత్యం గౌడ్, పడాల హనుమండు గౌడ్, ఆకుల రాజు, పడల మారుతి గౌడు, సుమారు గౌడ సంఘం సభ్యులు 75 మంది పాల్గొని ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## న్యాయ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో.. బాల కార్మిక వ్యతిరేక ర్యాలీ





**చోడవరం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** చోడవరం న్యాయ విజ్ఞాన వేదిక, మండల న్యాయ సేవాధికారి సంస్థ, పోలీసుల ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నుంచి పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి దుకాణాల వారికి అవగాహన కల్పించారు.14 సంవత్సరాల లోపు పిల్లల్ని పనిలో పెట్టుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ బి.రాజు చోడవరం పోలీసులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సయ్యద్ ఇమామ్ కు సేవా పౌర సన్మానం



**హైదరాబాద్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమాముకు సేవ పౌరసత్కారం దక్కింది. తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు వివిధ రంగాలలో సేవలందించినందుకు గాను సేవా పౌర సత్కారాన్ని అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నరసయ్య, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు సయ్యద్ ఇమామ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి కాకునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ థైరోకేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**తిరుపతి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** కెనరా బ్యాంకు డీజీఎం రవీంద్ర కుమార్ అగర్వాల్ పర్యవేక్షణలో కెనరా బ్యాంకు సర్కిల్ కార్యాలయం, తిరుపతి థైరో కేర్, డయాగ్నస్టిక్స్ సంయుక్తంగా మంగళవారం తిరుపతి ప్రకాశం మునిసిపల్ పార్క్లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. ఈ ఆరోగ్య శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు సర్కిల్ కార్యాలయ మార్కెటింగ్ టీమ్,ఆర్వో మార్కెటింగ్ టీమ్, రాజశేఖర్, డి ఎమ్ రాజేష్, సీఎం, హరగోపాల్, యశ్వంత్, సూర్య, సోమేష్ తదితర బ్యాంకు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. షుగర్ నిర్ధారణ, థైరాయిడ్, బి.పి.తదితర ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. బ్యాంకు కి సంబంధించిన డిపాజిట్ స్కీమ్స్ ఆర్టీడి బ్యాంకు సిబ్బంది వివరించారు. ఈ శిబిరానికి హాజరైన వారందరికీ పండ్లు,టీ, అందించారు. పార్క్లో పర్యటిస్తున్న వాకర్లు, జాగ్గర్లు ఈ శిబిరంలో వైద్య సేవలను వినియోగించు కున్నారు. కెనరా బ్యాంకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.



పట్టణానికి చెందిన శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సంస్థ నూతన క్యాలెండర్ ను మంగళవారం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంభం పామిలేటి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ప్రొద్దుటూరు మండల ప్రెసిడెంట్ శేఖర్ యాదవ్, వైసీపీ కౌన్సిలర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

*-ప్రొద్దుటూరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):*

# చివరి మడి వరకు సాగు నీరు అందిస్తాము

- చొప్పదండి రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు
- నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి

### యేసంగి పంటకు సాగునీరు అందజేస్తాం



**చొప్పదండి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గానికి వరప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిలుస్తుందని నారాయణపూర్ రిజర్వాయర్ జల కళను సంతరించు కుంటూనే పంటలకు సాగునీరు అందుతుంది. చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నాము అని నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తాం.రైతులు ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాము. కాగా నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి యేసంగి గంటలకు సాగునీరు అందజేస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు ఎంపీడీవో రామ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, పద్మాల రాజన్న దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు బొడ్డు మహేష్, కరుణాకర్ మధు, పడితపల్లి కిషన్,ముద్దం నగేష్,వేముల అంజి, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ కు 63 తులాల వెండి కిరీటం

### ఎమ్మెల్యే సమక్షంలో అమ్మవారికి అందజేసిన కార్పొరేటర్ శాంతి దంపతులు



**నాచారం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** నాచారం లోని పోలేరమ్మ దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన అమ్మ వారి విగ్రహానికి సుమారు 63 తులాల వెండి కిరీటాన్ని నాచారం కార్పొరేటర్ శాంతి దంపతులు చేయించారు. అనంతరం కిరీటానికి బంగారు పూత వేయించడం జరిగిందన్నారు. ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శ్రీ మహంకాళి సహిత మహకాలేశ్వర స్వామి దేవాలయ ప్రధాన పూజారి వేదాంతం నరసింహ మూర్తి పెద్ద పంతులు మరియు పోలేరమ్మ దేవాలయము పంతులు పవన్ కుమార్ శర్మ వేదమంత్రాలతో కిరీటాన్ని అమ్మ వారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, గద్ద యుగంధర్ యాదగిరి సువర్ణ సుగుణాకర్ రావు, లడ్డు శివ, నరసింహ గణేష్, ఈశ్వర్, కెప్టెన్, అనిల్, నర్సింగ్ రావు ఆలయ చైర్మన్ ప్రసాద్, శివరాంప్రసాద్ అధ్యక్షులు గౌడెల్లి సావిత్రి, ఈశ్వర్, నిర్మలా రెడ్డి శ్రీనివాస్ ఆలయ ఇంచార్జ్ రాఘవేంద్ర తదిరులు పాల్గొన్నారు.ద

# జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో సత్తా చాటండి




### రాష్ట్ర షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు

**కర్నూలు, డిసెంబర్ 24 (న్యూస్ న్యూస్):** డిసెంబర్ 27 నుంచి 29 తేదీ వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా పట్టణంలో జరగనున్న 43 వ జాతీయ స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీల లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు మంగళవారం కర్నూల్ నుంచి బయలుదేరింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు రాష్ట్ర జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారత మంత్రిత్వ క్రీడా శాఖ గుర్తింపు పొందిన షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఇండియా వారికి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పని చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సత్తా చాటాలని క్రీడలు నిత్య సాధన ద్వారా విజయాలు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజ్, సభ్యులు అమరేంద్ర, సురేష్, సుజాత, రోజా తదితరులు పాల్గొన్నారు. బాలుర జట్టు: జయంత్ (కెప్టెన్), (అన్నమయ్య జిల్లా), కిరణ్ (కృష్ణాజిల్లా), స్వరూప్ (ఎన్టీఆర్ జిల్లా), జయన్న (నంద్యాల జిల్లా) సాయి ఏకాంత (గుంటూరు జిల్లా) పవన్ తేజ (నెల్లూరు) చరణ్, కార్తీక్ (కర్నూలు జిల్లా), మౌళి (విశాఖపట్నం జిల్లా), వేద నిహాల్ (తిరుపతి జిల్లా), నారాయణ లాల్ (పల్నాడు జిల్లా) కోచ్: నాగరాజు (కర్నూలు) మేనేజర్: సురేష్ (నెల్లూరు) బాలికల జట్టు: అనూష, అను శ్రీ (అన్నమయ్య జిల్లా) రీదిమా (నెల్లూరు జిల్లా) ధనిక (కడప జిల్లా) రమ్యశ్రీ (కృష్ణాజిల్లా) పూజా శ్రీ (సత్య సాయి జిల్లా)చంద్రిక (ఎన్టీఆర్ జిల్లా) పావని, రహీమనిషియా (సత్య సాయి జిల్లా), నందిని (పల్నాడు జిల్లా), కావ్య, విష్ణు ప్రియ (అనంతపురం జిల్లా) కోచ్: సుజాత (అన్నమయ్య జిల్లా) మేనేజర్: రోజా (శ్రీ సత్య సాయి జిల్లా).

## మెకానిక్ మునీర్ కు ఆర్థిక సాయం

### తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు మునిరెడ్డి



**తిరుపతి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్న టూవీలర్ మెకానిక్ మునీరుకు తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 14 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మెకానిక్ వృత్తితో కుటుంబాన్ని పోషిస్తున్న మున్నీ రు అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న అసోసియేషన్ నాయకులు మెకానిక్ మునీర్ ఇంటికెళ్లి అతని పరామర్శించి అసోసియేషన్ తరపున 14వేల రూపాయలు వైద్య ఖర్చులకు అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో అసోసియేషన్ కార్యదర్శి జలంధర్ ఉపాధ్యక్షుడు గురు ఆచారి. లక్ష్మణరావు మహేష్ పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి



### కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ

**ముస్తాబాద్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ సాక్షిగా శీతాకాలం సమావేశాలలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశిస్తూ మాట్లాడిన మాటలను ఖండిస్తూ వెంటనే అమిత్ షాను మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో నిరసన తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా మాట్లాడిన మాటలపై క్షమాపణ చెప్పాలని కోరారు. అలాగే మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ముఖ్యులుగా హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,అంబేద్కర్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి సమాచారం చేరవేసేందు కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ నాయకులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**పలమనేరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో ఆశాజ్యోతి దివ్యాంగుల సంస్థ అధ్యక్షురాలు సుబ్బమ్మ, తలారి రమేష్,హరికృష్ణ, భాగ్యలక్ష్మి, వేణుగోపాల్, దొరబాబు, గోవిందు,భూలక్ష్మి, కనకమ్మ ఆధ్వర్యంలో మంగళవారం 65వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మేళ తాళాలతో అంగరంగ వైభవంగా దివ్యాంగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ లయన్స్ క్లబ్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లికి చెందిన ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు డా,స్వాతి, బహుజన రైతు కూలీల సమైఖ్య ప్రెసిడెంట్ శివాడి గోవిందయ్య, జనవికాస్ సంస్థ నిర్వాహకులు ప్రమీలమ్మ ఏపీ నిరుద్యోగ వికలాంగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మదనపల్లికి చెందిన ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు డా, స్వాతి చక్రపాణి, రిమ్మర్స్ సంస్థ నిర్వాహకులు సుధాకర్ కృషి వికాస్ ఫౌండేషన్ చైర్మన్ టి వి రమణ సి సి ఎఫ్ సభ్యులు శివరాం, పీ డబ్ల్యు డి తిరుపతి జిల్లా అధ్యక్షుడు మురళి, హరిత ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సోమ శేఖర్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** వేమూలవాడలో ఏర్పాటు చేసిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నదని అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను,8 లక్షల 75 వేల విలువ గల 26 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని, మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతీ పెద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనీ వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి



చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరిగిందని. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచీలకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. మెరుగైన వైద్యం అందించడనికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను పెంచడం జరుగుతుందన్నారు.రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు. సాంకేతికత కారణాల వలన ఆగిపోయిన వారికి కూడ తప్పకుండా రుణమాఫి చేస్తాం అని తెలిపారు. నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని,ఇప్పటికే మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 2009 కంటే ముందే మన ప్రాంతంలో చందుర్తి,రుద్రంగి, ఫాజుల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని,కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు..త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తహశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్హోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్శరములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కరుణాకర్, సయ్యద్ ఆదిల్ పాషా, నీరటీ మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరికి గురైన మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు మంగళవారం ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అందజేశారు. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణానికి చెందిన కొంతమంది బాధితులు గత కొన్ని రోజుల క్రితం మొబైల్ ఫోన్ పోయిందని కంప్లైట్ ఇచ్చారని, చోరీకి గురైన మొబైల్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్లో కేసు రిజిస్టర్ చేసి రికవరీ చేసినట్లు తెలిపారు.

*-పెబ్బేరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):*

## అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి




**నాగారం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘం కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అధ్యక్షతన సాదరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులకు గాను రెండు కోట్ల 30 లక్షలకు సి సి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ఇతర పనులకు తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో నాగారం మున్సిపాలిటీకి అన్ని రంగాలలో అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



**ఈనెల 26వ తేదీన కొడంగల్ నియోజకవర్గం లోని హకింపేటలో నూతనంగా ప్రారంభిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్స వానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా రావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.వెంకట రమణ నగరంలోని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసానికి చేరుకుని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.**

*-వికారాబాద్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):*

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు



**తాండూరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి తో పాటు నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ ప్రార్థన మందిరాలు నూతన శోభను సంతరించుకున్నాయి. తాండూరు పట్టణ కేంద్రంలోని మెథడిస్ట్ చర్చిని మంగళవారం రాత్రి విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం జరిగే క్రిస్మస్ పండుగ సందర్భంగా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తాండూరు మెథడిస్ట్ చర్చి డిస్టిక్ సూపరింటెండెంట్ కే.జనార్ధన్, తాండూరు నియోజకవర్గ క్రైస్తవ మైనారిటీ అధ్యక్షులు కిరణ్ ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక ప్రార్థనల కోసం నియోజకవర్గంలోని చర్చిలను సిద్ధం చేసినట్లు చర్చి నిర్వాహకులు తెలిపారు.

## విద్యుత్ సమస్యలకు త్వరలో పరిష్కారం



**తిరుపతి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తామని తిరుపతి టౌన్ విద్యుత్ డివిజన్ ఈఈ వి.చంద్రశేఖరరావు అన్నారు. సూపరెండెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు సూచనలతో మంగళవారం తిరుపతి డివి జన్ పరిధిలోని మాధవ్ నగర్ సబ్ స్టేషన్ లో వినియోగ దారులతో ఆయన సమావేశమయ్యారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఎటువంటి సమస్యలనైనా అధికారుల దృష్టికి తీసుకొస్తే అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశన్ని స్వద్వినియోగం చేయనుకోవాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఈఈ మునిప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.-

## శిక్షణ శాతాన్ని పెంచుతున్న పోలీసులు

### పోలీసులను అభినందించిన నగర పోలీసు కమిషనర్



**ఖమ్మం, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** హత్య కేసులో ఆరుగురు నిందుతులకు జీవిత ఖైదు శిక్ష,మరొకరికి ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించి పకడ్బందిగా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డ్ అందజేశారు. 2019 సెప్టెంబర్ 10న రాజకీయ వివాదాల కారణంగా పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మళకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా, ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష రూ.5వేల జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శ్రీనివాస్ ఇటీవల తీర్పు ఇచ్చారు.ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్కార్యాలయంలోఇన్స్పెక్టర్టి.రవికుమార్, ఎస్.ఐ.నాగ రాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ బాషా,కోర్టు డ్యూటీ ఆఫీసర్ గిరి, హెూంగార్డు సురేష్ బాబును అభినందించారు.

## స్మశాన అభివృద్ధి డబ్బులనూ వదలని సర్పంచ్ కొనిరెడ్డి



### మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపణలు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్మశాన అభివృద్ధి డబ్బును కూడా స్వాహా చేశారని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అవినీతి బాగోతంపై ఆయన విరుచుకుపడ్డారు. పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీ పక్కన ఉన్న ఖాదరబాద్ స్మశాన స్థలాన్ని అభివృద్ధి చేశారని 40 లక్షలు పంచాయతీ సాధారణ నిధుల ద్వారా డ్రా చేసి అవినీతికి తెగబడ్డారన్నారు. స్మశాన స్థలంలో కంపచెట్లు తొలగించి చదును చేసేందుకే ఎకరా 32 సెంట్లలో 40 లక్షల రూపాయలు పనులు చేశామనడం ఆయన ఆశ్చర్య వ్యక్తం చేశారు అంత చిన్న స్థలంలో చదును చేసేందుకు 40 లక్షలు ఎలా అవుతుందని ప్రశ్నించారు. స్మశాన స్థలాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా నగదును డ్రా చేసి ప్రజల సొమ్మును దోచుకున్న వైనాన్ని వివరించారు. 40 లక్షల దోచుకున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పై ఏసీబీతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మానవతా హృదయంతో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మున్సిపాలిటీ స్థలం పాలకమండలి తీర్మానంతో లీజు తీసుకుంటే దానిపై ఏసీబీ విచారణ జరుపుతున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజల రెడ్డి ఒకే పనిలో 40 లక్షలు దోపిడీ చేసిన శివచంద్రా రెడ్డిపై ఎందుకు విచారణ జరపకూడదో స్పష్టం చేయాలన్నారు. అంతే కాకుండా కొత్తపల్లి పంచాయతీ పరిధిలో శివచంద్రారెడ్డి అవినీతికి అంతే లేదని భవిష్యత్తులో సర్పంచ్ అవినీతి బాగోతం బట్ట బయలు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తపల్లి పంచాయతీ ఎంపీటీసీ హరిత నాయకులు మోషే నల్లదేశి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని లబ్దిదారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మంగళవారం స్థానిక నాయకులతో కలిసి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. మొత్తం తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఆయన అందజేశారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ హనుమంతరావు కి వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.**

*-వలిగొండ, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):*

### లక్ష్మమ్మ స్మారక విద్యాలయంలో క్రిస్మస్ వేడుకలు




**మేడ్చల్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యా నిలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంటా క్లాస్ వేషధారణలతో ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలోనే పండుగలను, ఆచార సంప్రదాయాలను పరిచయం చేయడం ద్వారా వారిలో భిన్నత్వంలో ఏకత్వం అనేది అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సేవలో డాక్టర్లు బాధ్యతగా ప్రవర్తించాలి

- **నూతనంగా నియమితులైన వారికి దిశా నిర్దేశం చేసిన జిల్లా వైద్య అధికారి డా.రఘునాథ్ స్వామి**



**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా నియమించబడిన మెడికల్ ఆఫీసర్ల కోసం ఆరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ బస్తీ దవాఖానాల్లో నియమించబడిన మెడికల్ ఆఫీసర్ల కోసం మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్లను బస్తీ దవాఖానాల కార్యాచరణ రూపం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ, కార్యాచరణపై సమగ్ర అవగాహనను ఆయన అందించారు. బస్తీ దవాఖానాల పని తీరు అందించబడే విస్తృత సేవల గురించి వివరించారు. వీటిలో ముఖ్యమైనవి, గర్భిణి స్త్రీల ఆరోగ్యం, శ్రేయస్సును నిర్ధారించేందుకు పర్యవేక్షణ ఏఎన్సీ (అంతెనాటల్ కేర్) సేవలు, వైద్య పరిస్థితులను సమయానికి గుర్తించి చికిత్స అందించేందుకు నిర్ధారణ సేవలను అందించడం అన్నారు. (తెలంగాణ డయగ్నొస్టిక్స్ శాంపిల్ కలెక్షన్స్) ఓపి సేవలు, తక్షణ వైద్య అవసరాలను తీర్చడంలో సాధారణ ఆరోగ్య సేవలను నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ చికిత్స అందించడం, నిర్దేశించిన పనివేళల్ని పాటించడం సేవలపై దృష్టి కలిగి ఉండడం మీద ప్రాధాన్యతను వివరించారు. రోగుల సంరక్షణ, సమాజ ఆరోగ్య అభివృద్ధిని ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ప్రోత్సహించారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం బస్తీ దవాఖానాల ద్వారా ఆరోగ్య సంరక్షణ నుబలో పేతం చేయడం నాణ్యమైన సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి మంజుల రాజేశ్వర్ రెడ్డి, ఎన్హెచ్ఎమ్ లు పాల్గొన్నారు.

## శ్రీరామ దండు భజన బృందం సేవలు అభినందనీయం

### జవహర్ నగర్ లో వైభవంగా మహా పడిపూజ



**జవహర్ నగర్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్కెట్ రోడ్ మల్లన్న గుడి పక్కన ఎల్లమ్మ దేవాలయ దగ్గర శ్రీ సుదర్శన్ గురుస్వామి వారసుడు నరేష్ గురు స్వామి ఆధ్వర్యంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గురుస్వామి సన్నిధాన స్వాముల తో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప మహా పడిపూజ లలో మొదటగా గణపతి హెూమం, కలశపూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ, శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు, అయ్యప్ప అలంకరణ, అయ్యప్ప స్వామి పూజ అయ్యప్ప స్వాముల శరణు ఘోష నినాదాలతో నడుమ అయ్యప్ప అభిషేకం, మహా పడిపూజ జరిగింది.శబరిమల లో ఉన్న అయ్యప్ప స్వామి ఇక్కడనే కొలువుదీరి జవహర్ నగర్ ప్రజలకు అష్ట ఆయురారోగ్యాలను అభయా హస్తంతో ప్రసాదిస్తున్నట్లుగా అనిపించిందని భక్తులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దొంతగాని శాంతి గౌడ్ హాజరై మాట్లాడుతూ అయ్యప్ప స్వామి చల్లని చూపు మన జవహర్ నగర్ పై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అయ్యప్ప భక్తులకు అన్నదాన ప్రభువు శ్రీకాంత్ గురు స్వామి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ కార్పొరేటర్లు బింగి,లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ. అధ్యక్షులు భాషవాని కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి, రెడ్డి శెట్టి మహేష్, పారిశ్రామికవేత్త శైలేష్ యాదవ్, పి.వి.యమ్ బ్రదర్స్ రమేష్ గురుస్వామి, శ్రీను గురు స్వామి, జగన్ గురు స్వామి, సిద్దేశ్వర గురుస్వామి, శ్రావణ్ గురుస్వామి, శ్రీమన్ గురుస్వామి, చెన్నారెడ్డి గురుస్వామి, రాజశేఖర్ గురుస్వామి, జవహర్ నగర్ గురు స్వాములు, కన్నె స్వాములు, కత్తిస్వాములు, ఘంట స్వాములు, పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు సందేశం మానవ మనుగడకు ఉత్తమ మార్గం

### క్రిస్మస్ వేడుకల సందర్బంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, డిసెంబర్ 24 (నిఘా న్యూస్)** ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల పాస్టర్ లకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం ఏఎస్ రావు నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడిలో ప్రేమ ,క్షమగుణం పెంపొందాలి అనేది యేసు క్రీస్తు ఆలోచన విధానం, నిత్యం ఆచరణనియం అని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు ప్రభువు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈనెల 27, 28, 29 తేదీలలో...
# కూచిపూడి పతాక స్వర్ణోత్సవ వేడుకలు

**మూడు రోజుల ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష**

**విజయవాడ/కూచిపూడి, డిసెంబర్ 24(నిఘా న్యూస్):** కృష్ణాజిల్లా కూచిపూడిలో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమిషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సహకారంతో ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించే "కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు"విజయవంతం కావడానికి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ డీకే. బాలాజీ ఆదేశించారు. మొవ్వ మండలం కూచిపూడి లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో మంగళవారం వివిధ శాఖలకు చెందిన మండల, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మూడు రోజులు కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసే కళాకారులకు అతిథులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను నిర్వహించాలని సూచించారు. అలాగే ఉత్సవాలు కొనసాగే ప్రాంగణాలలో బయోటాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖరరావు, జిల్లా ఇన్చార్జి డిపిఓగానున్న సీఈవోకన్నమనాయుడు, నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సీఈవో, డైరెక్టర్ డాక్టర్ తాడేపల్లి, ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు, కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, టూరిజం శాఖ జిల్లా మేనేజర్ రామ లక్ష్మణ్ తోపాటు మండల ప్రత్యేక అధికారి డి సిడిపిఓ(అవనిగడ్డ) శేషు కుమారి, తాసిల్దార్ కే.మస్తాన్, ఎంఈఓ కే.శ్రీలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ఏఈ కెఎస్ఆర్ ప్రసాద్, ఈవోపీఆర్ డి ఎమ్మెస్ కే పరమాత్మ, పామర్రు సీఐ సుభాకర్, ఫైర్ ఆఫీసర్ కే వెంకటేశ్వరరావు, ఎస్సై ఎం.సుబ్రహ్మణ్యం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పందుల దాడిలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

- కుక్కలు,పందులు కరిస్తే నాకేం సంబంధం
- కుక్కలు పందులకు కాపలా కాయమంటారా
- ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, బదిలీ చేస్తారు అంతేగా
- కంగ్టి పంచాయతీ కార్యదర్శి సుభాష్ ఇష్టరాజ్యం
- వీధి కుక్కలు, పందును నియంత్రించాలని వేడుకోలు



**కంగ్టి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** వృద్ధుడిపై ఊర పందులు దాడి విషయంలో స్థానిక గ్రామ సెక్రటరీ అవమానకర రీతిలో మాట్లాడటం వివాదానికి దారి తీస్తుంది. గతంలోనూ ఇలాంటి ఘటనలు పునరావృం అయినప్పుడు కూడా మోనార్క్‌ల వ్యవహరించడని విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే, వృద్ధుడిపై గ్రామ పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన కంగ్టి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామాన్ని చెందిన లాలప్ప(75)బయటకు వెళ్తుండగా వెనుక నుండి వచ్చి పందులు దాడి చేశాయని ఆయన పేర్కొన్నారు. మొహం, కాలు చేతులు,వీపుపైన కోరికి తీవ్రంగా గాయం చేశాయన్నారు. ఇలాంటి ఘటనే గతంలోనూ కంగ్టి గ్రామంలో కుక్కలు పందులు పిల్లపై దాడి చేశాయని స్థానిక ప్రజల తెలిపారు.స్థానిక గ్రామ పంచాయతీ సెక్రటరీ సుభాష్ దృష్టికి తీసుకెళ్లగా నిమ్మకు నేరేత్తిన్నట్లు వ్యవహారించారు. కుక్కలు, పందులు కరిస్తే నేనేం చేయాలి ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నాడని కేవీపీఎస్ సభ్యులు పేర్కొన్నారు. తన పిల్లల్ని రక్షించుకోవడానికే పంది వృద్ధుడిపై దాడి చేసి ఉంటుందని సెక్రటరీ సుభాష్ తెలిపారు.రోజు వాటికీ కాపాలా ఉండమంటారా అని అసహనం వ్యక్తం చేశారు.పై అధికారులకు చెప్పినా భయం లేదని బదిలీ చేస్తారేమో అంతేగా అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. దీనితో గ్రామ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. వెంటనే అయన పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# షూ లేస్‌తో ఉరి వేసుకుని బాలుడి ఆత్మహత్య



**విశాఖపట్నం, డిసెంబర్24 (నిఘా న్యూస్):** విశాఖలోని అక్కయ్యపాలెంలో ఓ బాలుడు షూలేస్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అమ్మమ్మ వద్ద ఉంటూ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. అయితే బాలుడు ఆన్లైన్ గేమ్స్ ఎక్కువగా ఆడేవాడు ఆన్ లైన్లో గేమ్స్ హర్రర్ వీడియోలు చూడొద్దని తల్లిదండ్రులు మందలించారు. దాంతో బాత్రూంలో షూ లేస్ తో హ్యాంగర్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## విలీన పంచాయతీల సిబ్బందికి...
# మున్సిపల్ వేతనాలు అమలు చేయాలి

**సిపిఎం నేత చింతల యాదయ్య**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించాలని ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం పార్టీ చింతల యాదయ్య, మండల కార్యదర్శి సబితా వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో గ్రామపంచాయతీలుగా ఉన్న గ్రామాలు ఔషపూర్, మాదారం, అంకుశాపూర్, ఎదులబాద్, మర్రిపెల్లిగూడా, ఘనపురం గ్రామాల్లో ఇప్పుడు ఘట్కేసర్ మున్సిపాలిటీలో విలీనమైనాయి. ఆ గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితిలో స్థానిక ప్రజలు అయోమయంలో ఉన్నారని ఆయన తెలిపారు. అట్టి సమస్యలను గ్రామాలలో పర్యటించి తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కమిషనర్ ను కలిసిన సిపిఎం నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్ సబిత, మండల కమిటీ సభ్యులు కే చంద్రమోహన్ ల బృందం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి అవుతాయి అనుకున్న గ్రామాలు వెనుకబడి పోయాయని అన్నారు. వీధి దీపాలు లేక చీకట్లో మగ్గుతున్నారని, ఆ ప్రజలు ఇంకాఎవరిని అడగాలో తెలియని అయోమయంలో పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఘనపురం గ్రామానికి వెళ్లే సిసి రోడ్డు దారిలో వీధి దీపాలు లేక ప్రయాణికులు రాత్రి సమయంలో నానా అవస్థలు పడుతున్నారని వారు పేర్కొన్నారు.

వెంటనే ఆ రోడ్డు మార్గాన వీధి దీపాలు అమర్చాలని కమిషనర్ ని కోరారు. కొత్తగా వెలిసిన కాలనీలలో ఇండ్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న వారికి సరైన రోడ్డు కరెంటు స్తంభాలు వీధి దీపాలు లేక నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. విలీనమైన గ్రామాలలో ఉన్న సిబ్బందికి గ్రామ పంచాయతీలో ఉన్న అప్పటి జీతమే వారికి ఇస్తున్నారని, మున్సిపాలిటీలో విలీనమైన సిబ్బందికి మున్సిపాలిటీలో ఇచ్చే జీతాలు వారికి కూడా చెల్లించాలని వారు కోరారు, మున్సిపాలిటీకి సంబంధించినటువంటి పద్ధతిలో వారికి బట్టలు,



బూట్లు, చెప్పులు, సబ్బులు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండయ్య, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య పేరుతో ...
# అక్కల జ్యోతి మింగిన డబ్బులు కక్కిస్తాను

**రెండవ వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ**

**పెబ్బేరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న మహిళ సంఘం భవనం కూల్చలేదని రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ తెలియజేశారు. నాపై అసత్య ప్రచారాలు మానుకోవాలని లేకపోతే నీకు తగిన బుద్ధి చెప్తామని కౌన్సిలర్ అక్కమ్మ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆమె మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను కొంతమంది మహిళా సంఘం నాయకులతో కలసి నన్ను అరెస్టు చేపించాలని తపన పడుతున్నారని,అది సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మహిళా సంఘం పేరు చెప్పుకొని మీరు చేసిన అరాచకాలు అక్కల జ్యోతి ఐకెపి కేంద్రంలో వడ్లకు జ్యోతికి, 24 లక్షల కమిషన్ వస్తే 12 లక్షలు మాత్రమే మండల మహిళా సమాఖ్యకు రాసి ఇచ్చారని మిగతా 12 లక్షలు లెక్కలు చూపించలేదని పార్టీ లెక్కలు మీ దగ్గర రికవరీ చేయిస్తామని అక్కల జ్యోతికి సవాల్ విసిరారు. నీవు చేసిన అరాచకాలు పెబ్బేరు పట్టణ ప్రజలకు తెలుసునని,ఆ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి మాత్రమే మీరు ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆశీస్సులతో పట్టణ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్నానని మీలాగా అన్యాక్రాంతమైన భూములు లాక్కోలేదని, మహిళా సమాఖ్య భవనానికి ఎటువంటి ఇబ్బంది జరగకుండా రోడ్డు




నిర్మాణం పనులు జరగాలని వారు సూచించడంతోనే ఆ బిల్డింగ్ ముందు ఉన్నటువంటి వరండాలు మాత్రమే తొలగించామని ఆమె తెలియజేశారు. నేను చేసింది ప్రజల కోసమేనని, నిత్యం బాటసారుల కోసం రహదారి ఏర్పాటు భవనం ముందు ఉన్న బాల్కనీ మాత్రమే తీసివేశానని ఆమె తెలియజేశారు. అర్ధరాత్రి బిఆర్ఎస్ నాయకులాగా ప్రకృతి సంపదను కూల్చలేదని, నేను తప్పు చేశానో బిఆర్ఎస్ నాయకులు తప్పు చేశారో, పెబ్బేరు చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చర్చకు రెడీ అంటూ ఆమె బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు కావాలని మహిళా సంఘం నాయకులను రెచ్చగొట్టి నాపై ప్రెస్ మీట్ పెట్టిస్తున్నారని పెబ్బేరు రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ ఆరోపించారు.

# అన్నమయ్య విగ్రహానికి శాంట క్లాస్ టోపీ

- కరుణాకర్ రెడ్డికి సనాతన ధర్మం గురించి మాట్లాడే అర్హత లేదు
- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** స్థానిక చిన్నబజారు వీధిలోని గాలిగోపుర మఠాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఈఓ మునికృష్ణ మూర్తి ఎమ్మెల్యేకి స్వాగతం పలికి మఠం ఆవరణలోని శ్రీకృష్ణుని ఆలయంలో పూజలు నిర్వహించారు. పూజారులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆశీర్వదించారు. అనంతరం మఠం ఆవరణను పరిశీలించారు. వర్షాకాలంలో భవనం లీకేజీల కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు ఈఓ ఎమ్మెల్యేకు వివరించారు. కోటి రూపాయలతో మఠంలో మరమ్మత్తులు చేయించాలన్న ప్రతిపాదనలు రెండేళ్ళుగా పెండింగ్‌లో ఉన్నట్లు ఈఓ ఎమ్మెల్యేకి వివరించారు.



క్రీస్తుశకం 1413లో స్థాపించిన గాలిగోపుర మఠం చరిత్ర ఘనమైనదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. దేవాదాయ శాఖ ఆధీనంలో నడుస్తున్న ఈ మఠం మరమ్మత్తులకు కోటి రూపాయలు టిటిడి అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా అన్నమయ్య విగ్రహానికి శాంట క్లాస్ టోపీ పెట్టడం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆకతాయల పనిని ఏదో పెద్ద అపచారం జరిగిందంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి రాద్ధాంతం చేయడం తగదని ఆయన అన్నారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దేవాలయాల్లో జరగని అపచారం లేదని ఆయన అన్నారు. రథాలు తగలబెట్టడం, దేవుడి విగ్రహాల తలలు తెగ్గొటడం వంటివి లెక్కలేనన్ని జరిగాయన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు వాడే నెయ్యి కల్తీ కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ గా ఉండగానే జరిగిందని ఆయన చెప్పారు. కరుణాకర్ రెడ్డి సనాతన ధర్మంపై మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సనాతన ధర్మం కాపాడటానికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, దినేష్ జైన్, ఆముదాల వెంకటేష్, వినోద్, మావిళ్ళ సుధాకర్,టిడిపి నాయకులు ఆముదాల తులసి రామ్, జయకుమార్, చుక్కల దాము, రవి శంకర్ యాదవ్, బిజెపి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ఒకటవ వార్డులో పార్కు స్థలం కబ్జా

**మున్సిపల్ కమిషనర్ కు స్థానికుల ఫిర్యాదు**



**మేడ్చల్, డిసెంబర్ 24(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ ఒకటవ వార్డు పరిధిలోని శ్రీ శ్రీనివాస నగర్ కాలనీ పార్కు స్థలాన్ని రక్షించాలని కమిషనర్ నాగిరెడ్డికి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం కాలనీవాసులు కౌన్సిలర్ వీరమల్ల మానస శ్రవణ్ తో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 74లో శ్రీనివాస నగర్ పేరిట లే అవుట్ చేసి ప్లాట్ నెంబర్ 52ను పార్కు స్థలంగా అప్పటి గ్రామ పంచాయతీకి అప్పజెప్పారన్నారు. ఈ స్థలాన్ని అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మానం ద్వారా ఒక ప్రైవేట్ వ్యక్తికి పరిహారం కింద కట్టబెట్టారని అనంతరం అతను మరొకరికి అమ్ముకున్నాడని తెలిపారు. మేడ్చల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్‌గా మారిన సందర్బంలో ఈ తీర్మానాన్ని పంచాయతీ రద్దు చేశారు. సదరు స్థలాన్ని పార్కుగానే మున్సిపల్ రికార్డులో సైతం నమోదు చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడ్డాక కౌన్సిలర్ మానస శ్రవణ్ చొరవతో పార్కు అభివృద్ధికి రూ. ఐదు లక్షలతో ప్రహరీ, గేటు ఏర్పాటు చేశారు. దీంతో ప్లాటు కొన్న వ్యక్తి కోర్టుకు వెళ్లి పనులను అడ్డుకున్నాడు. అప్పటి నుండి పార్కు స్థలంపై మున్సిపల్, అతని మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. ఇలా ఉండగా కోర్టు నుండి తుది తీర్పు రాకున్నా సోమవారం సదరు వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా పార్కు స్థలంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశాడు. దీంతో కాలనీ వాసులు వెంటనే ఈ విషయాన్ని కమిషనర్ నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.త్వరలోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేసి పార్కు ను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కామిడి ప్రదీప్ రెడ్డి, సామ నర్సింహా రెడ్డి, గడీల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ శర్మ, సంతోష్, ఆనంద్, స్వామి, నవీన్ రెడ్డి ఉన్నారు.

## నెల 15 నుండి...
# ఆశా వర్కర్ల బస్సు యాత్ర

**ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్**




**మల్కాజిగిరి, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** ఆశ వర్కర్లకు పిక్సడ్ వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలి. సీఐటీయు ,కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు వచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 నుంచి 31 వరకు బస్సు యాత్ర కొనసాగుతుందని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు, సిఐటి మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు తెలియజేశారు. బస్సు యాత్ర సంబంధించి వాల్ పోస్టర్ ను మల్కాజిగిరి చౌరస్తాలో విడుదల సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు ఏ. హేమలత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆశలకి ఇచ్చిన వాగ్దానాన్ని 18 వేల ఫిక్స్ వేతనాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఆశా వర్కర్స్ కు వర్తింపజేయాలి. గౌరవ వేతనం కాకుండా ఫిక్స్ వేతనం నిర్ణయించి అమలు చేయాలి. పారితోషకాలు లేని పనులను ఆశ వర్కర్స్ తో చేయించకూడదు. సంవత్సరకాలంలో ఉన్నటువంటి పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి. ఆశ వర్కర్లకు ఏఎన్ఎం గా పదోన్నతులు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. హెల్త్ కార్డులు జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు పది లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వసంత హేమలత, ఆశలత, రాజ్యలక్ష్మి, సుమలత,శశికళ నమ్రత, సుజాత తదితరులతో పాటు వందమందిపైగా ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# ఒక్క ఆరోపణ నైనా నిరూపించ గలిగారా..!

- విలేకరుల సమావేశం నిర్వహిస్తే శాంతి భద్రతలకు విఘాతమా..!
- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 24 (నిఘా న్యూస్):** అవినీతిని బట్టబయలు చేస్తే శాంతి భద్రతలకు విఘాతమా అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక డిఎస్పిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలో సుందరయ్య కాలనీ పక్కన స్మశాన స్థలంలో అవినీతి జరిగిందని ప్రజలకు వివరించేందుకు స్మశానం దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని పోలీసులు నోటీసులు ఇచ్చారన్నారు. అదే విషయంపై డిఎస్పిని కలిసి ప్రజాధనం దుర్వినియోగం, అవినీతి జరిగిందని ప్రజలకు తెలిపేందుకే విలేకరుల సమావేశం ఏర్పాటు చేశామని అంతే తప్ప మరొకటి కాదని వివరించినట్లు తెలిపారు. స్మశాన వాటికను చదును చేసి కంప తొలగించేందుకు 40లక్షలు నిధులు దుర్వినియోగం చేశారని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి వెళ్లి పరిశీలించగా అక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అదే విషయాన్ని ప్రజలకు విలేకరుల సమావేశం ద్వారా ప్రజలకు వివరించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. నిజంగా ఎలాంటి అవినీతి చేయలేదని భావిస్తే విలేకరుల సమావేశాన్ని ఎందుకు అడ్డంకులు సృష్టించారో స్పష్టం చేయాలన్నారు. గతంలో వైసిపి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను నంద్యాల వరద రాజుల రెడ్డి ఎన్నోసార్లు సందర్శించి పరిశీలించినా తామేమి అడ్డంకులు సృష్టించలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా ఎక్కడైనా విలేకరుల సమావేశాన్ని నిర్వహించే హక్కు ఉందని కానీ పోలీసు అధికారుల ఆదేశాలను గౌరవించి అక్కడ విరమించుకొని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో పేద ప్రజలకు అన్నదానం నిర్వహించాలన్న సంకల్పంతో నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ స్థలాన్ని సేవా కార్యక్రమాలకు లీజు తీసుకున్నమాట వాస్తవం అన్నారు. అందులో కూడా అవినీతి జరిగిందని



ఏసీబీ విచారణ చేయడం బాధాకరమన్నారు.

ఇప్పటికే మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులలో నిధులు దుర్వినియోగం జరిగాయని విజిలెన్స్ విచారణ చేపట్టారని అన్నారు. తాము ఎక్కడ అవినీతికి పాల్పడలేదని అందుకే ఇంతవరకు ఏ ఒక్క అంశంపై కూడా నిరూపించలేక పోయారని అన్నారు. కానీ కొత్తపల్లి సర్పంచ్ అవినీతిపై ఎందుకు విచారణకు ఆదేశించారో స్పష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా కౌన్సిలర్లు గుర్రం లావణ్య ఎంవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com